# దేవుని వాక్యాలే - ఆత్మీయముగా చంపే అభ్యంతర బండలు

అభ్యంతర బండలను వేయుదునని ముందుగానే ప్రవచించబడినది (యిర్మీయా 6:21). అవి తగిలి ఇశ్రాయేలీయులు, అన్యులు ఆత్మీయముగా చనిపోవుదురని ప్రవచించబడినది (యేహె 3:20). అందుకే నేటికీ ఆత్మీయముగా చనిపోవుచున్నారు (రోమా 9:32-33; 10:1-3 = యోహాను 7:37-49). చావక బ్రతికియున్న మీరు అభ్యంతర బండలను గుర్తించి మీ ఆత్మను రక్షించుకొనుటకు సిద్ధపడండి, త్వరపడండి లేకుంటే మీరు ఆత్మీయముగా మరణించినట్లే (యోహాను 12:42-43; మత్తయి 15:12-14)!

**వివరణ:** (a). దేవుని వాక్యం - ఛాయ గా వ్రాయబడినది (హెబ్రీయులకు 10:1).

(b). దేవుని వాక్యం - అలంకారము గా వ్రాయబడినది (గలతీ. 4:24-31).

(c). దేవుని వాక్యం - ఉపమానము గా వ్రాయబడినది (మత్తయి 13:10-15).

(d). దేవుని వాక్యం - మర్మము గా వ్రాయబడినది (1 కొరింథీ. 2:7-14; కొలొస్స. 2:1-7; ఎఫెసీ. 3:3)

(e). దేవుని వాక్యం - సామెత గా వ్రాయబడినది (యోహాను 16:25; ని.కా. 23:120-21).

(f). దేవుని వాక్యం - దృష్టాంతము గా వ్రాయబడినది (1 కొరింథీ. 10:11)

(g). దేవుని వాక్యం - స్పష్టము గా వ్రాయబడినది (ని.కా. 20:1-6; కీర్తనలు 119:140).

***కనుక ఉన్నది ఉన్నట్లు నమ్మక (ఎఫెసీ. 4:20-21) - సమస్తాన్ని పరిశీలించి సర్వ సత్యాన్ని నమ్మండి (1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12 ; పిలిప్పీ. 4:8-9; తీతు 2:12-15) లేకుంటే ఆత్మీయంగా చంపబడతారు!***

(01a). మాములుగా చూచినప్పుడు - "యావె" వారు ఒక్కరే కనిపించారు (ఆదికాండము 18:1).

(01b). కన్నులెత్తి చూచినప్పుడు - ముగ్గురు కనిపించారు (ఆదికాండము 18:2).

**లాజిక్1:** ముగ్గురిలో ఒకాయన - "యావె" వారు, మిగిలిన ఇద్దరు మనుస్యులు - ఇద్దరు దేవ దూతలు (ఆదికాండము 19:1-10). దేవుడు మరియు దేవదూతలు - మనుష్యుల రూపంలో ప్రత్యక్షమైనారు.

(02a). యాకోబు వారికి దేవుడు - దేవదూత లేక దూత రూపంలో ప్రత్యక్షమైనారు (అదికాండము 31:11; హోషేయా 12:1-5). (02b). యాకోబు వారికి దేవుడు - నరునిగా ప్రత్యక్షమైనారు (అది.కా. 321:24).

**లాజిక్2:** దేవుడు (హోషేయా 12:3 = ఆ.కా. 32:28-30) = దూత (హోషేయా 12:4) = "యావె" వారు (హోషేయా 12:5) = నరుడు (ఆదికాండము 32:24-30). దేవుడు దూత లేక నరుని రూపంలో ప్రత్యక్షమైనారు. ఒకే నా? ***గమనిక: ఏర్పర్చబడని వారికి - వాక్యము అభ్యంతర బండగా నిలిచియున్నది (1 పేతురు 2:8; రోమా 9:27-33; 11:1-12; ఎఫెసీ. 5:17; కొలొస్స. 1:3-29).***

(03a). మోషే వారికి దేవుడు - యెహోవ దూత లేక దేవదూత రూపంలో ప్రత్యక్షమైనారు (ని.కా. 3:1-2 = అపో.కా. 7:30-35). (03b). మోషే వారిని - పొద నడుమ నుండి పిలిచింది దేవుడు అనగా "యావె" వారు (ని.కా. 3:4-6 = అపో.కా. 7:30-35). **లాజిక్3:** యావె దూత (ని.కా. 3:2 = యెహోవ అనునది తప్పుడు తర్జుమా) = దేవదూత (అపో.కా. 7:30-35) = "యావె" వారు (ని.కా. 3:4 = అపో.కా. 7:30-35) = దేవుడు (ని.కా. 2:23 = 3:4-6, 14-15). దేవుడు దేవదూత లేక యెహోవ దూత రూపంలో ప్రత్యక్షమైనారు. ఒకే నా? ***గమనిక: ఏంతో నీతి, పరిశుద్ధత ఉన్నదని, యెహోవ = యేసు అని నమ్మకపోతే నరకం తప్పదు (యోహాను 8:24).***

(04a). నాకు ముందు ఏ దేవుడు లేడు, నా తర్వాత ఉండడు - ని.కా. 20:1-4; యెషయా 44:8; 43:10-11.

(04b). నేను జయించి నా త్రండ్రితో కూడా అయన సింహాసనమందు కూర్చుండి యున్న ప్రకారము - ప్రకటన 3:21. *కుడి ప్రక్కన ఆసీనుడాయెను* - హెబ్రీ. 8:1-2; అపో.కా. 7:55; ఎఫెసీ. 1:20-21.

**లాజిక్4**: నేను (యాషువ). నా తండ్రి (యావె). ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు దీనర్థము. పరలోక మందు ఒకేఒక సింహాసనముంది (1 రాజులు 22:19; యెషయా 6:1-1-5; యెహేజ్కేలు 43:7-9), దానిమీద ఒకేఒక వ్యక్తి మాత్రమే ఆసీనులైయున్నారు (ప్రకటన 4:2-11; 5:1-13). కనుక "యావె" వారు = గొర్రెపిల్ల అనగా “మెస్సియా” వారు (యెషయా 43:9-15; ప్రకటన 1:11-18; 4:8-11 = ప్రకటన 5:12; 7:9-17; 16:17).

(05a). సమ్సోను తల్లిదండ్రులకు "యావె" వారు  దేవదూత రూపంలో, దైవజనుని రూపంలో, మనుస్యుని రూపంలో ప్రత్యక్షమైనారు (న్యాయాధిపతులు 13:1-23).

(05b). సమ్సోను తల్లిదండ్రులకు ప్రత్యక్షమైన రూపము - తనదేనని "యావె" వారు అగ్ని జ్వాల రూపంలో ప్రత్యక్షమై నిర్ధారించారు (న్యాయాధిపతులు 13:22-23).

**లాజిక్5:** దేవుడు (న్యా.ప. 13:22) = దైవజనుడు (న్యా.ప. 13:6) = యావె దూత (13:3,15-16) = దేవుని దూత (13:9). "దేవుడు" దైవజనునిగా (న్యా.ప. 13:6) లేక "యావె దూత" గా (2:1-5; 6:11; 13:3, 13,16) లేక దేవుని దూతగ (13:9-11) ప్రత్యక్షమైనారు. *మీ అజ్ఞానానికి దేవుడు బాద్యుడు కాదు ( హోషేయా 14:9; యెషయా 5:13; మార్కు 7:20-23; 2 తిమోతి 3:7****; 2*** *పేతురు 2:12-22; 3:16-17; యూదా 10 X 2 తిమోతి 2:7).*

(6a). అబియాము 3 సంవత్సరములు పరిపాలించెను - 1 రాజులు 15:1-3; 2 ది.వృ. 13:1-22.

(6b). అబియాము 40 సంవత్సరములు పరిపాలించెను - యిర్మియా 6:21. ఋజువులు WWW.YHWHCALENDAR49.COM లో JEWISH HISTORY లో 83-84వ పేజీలో చూడండి.

(7a). ఆసా 41 సంవత్సరములు పరిపాలించెను - 1 రాజులు 15:9-10.

(7b). ఆసా 56 సంవత్సరములు పరిపాలించెను - యిర్మియా 6:21. ఋజువులు WWW.YHWHCALENDAR49.COM లో JEWISH HISTORY లో 84-86వ పేజీలో చూడండి.

(8a). అమజ్యా 29 సంవత్సరములు పరిపాలించెను - 2 రాజులు 14:1-2.

(8b). అమజ్యా 40 సంవత్సరములు పరిపాలించెను - యిర్మియా 6:21. ఋజువులు WWW.YHWHCALENDAR49.COM లో JEWISH HISTORY లో 88-89వ పేజీలో చూడండి.

**లాజిక్6**: సొలొమోను రాజు వారి పాలన 5వ సంవత్సరము నుండి సిద్కియా రాజు వారి పాలన 10వ సంవత్సరము వరకు 490 సంవత్సరములుఉన్నవి. 490 సంవత్సరములలో 70 విశ్రాంతి సంవత్సరములున్నవి. 70 విశ్రాంతి సంవత్సరములు పాటించనందుకే 70 సంవత్సరములు చెరకు పంపబడినారు (2 దినవృత్తాంతములు 36:21-23 = లే.కా. 26:34-43).

(9a). 3వ దినమున లేచెదను - లూకా 18:33; మత్తయి 16:21.

(9b). 3 దినములైన తర్వాత లేచెదను - మత్తయి 27:63; 1 కొరింథీ. 15:3-9.

(10a). మొదట మరియకు కనబడెను - మార్కు 16:9.

(10b). మొదట కేఫాకు కనబడెను - అపో.కా. 10:438-41; 1 కొరింథీ. 15:3-9.

(11a). ధర్మశాస్త్రమును - కొట్టివేసెను - ఎఫెసీ. 2:13-14; కొలొస్స. 2:13-15.

(11b). ధర్మశాస్త్రమును - స్థిరపరచెను - రోమా 3:31; 13:10; 1 తిమోతి 1:3-11.

(12a). అంతరంగమందు - యూదుడైయుండాలి - రోమా 2:26-29.

(12b). శరీరమందు - యూదుడైయుండాలి - అపో.కా. 16:1-3.

(13a). ధర్మశాస్త్రము వలన - నీతిమంతులగుదురు (1 తిమోతి 1:3-11; గలతీ. 2:14, 5:3).

(13b). ధర్మశాస్త్రము వలన - నీతిమంతులు కారు (రోమా 3:20).

(14a). ధర్మశాస్త్రము - ఆత్మ సంభంధమైనది (రోమా 7:14; 1 తిమోతి 1:3-11).

(14b). ధర్మశాస్త్రము - శరీర సంభంధమైనది (రోమా 2:25).

(15a). ప్రార్ధించి - అన్ని తినవచ్చును - 1 తిమోతి 4:1-5; రోమా 14:1-2.

(15b). హేయమైనవి తినువారు - ఒక్కరు తప్పకుండా నశించెదరు - యెషయా 66:17; రోమా 2:12, 3:31.

(16a). విశ్రాంతి దినము - కొట్టివేయబడినది, పాటించరాదు (ఎఫెసీ. 2:13-150).

(16a). విశ్రాంతి దినము - నిలిచియున్నది, పాటించాలి (యెషయా 56:1-7; రోమా 11:13-23).

(17a). పండుగలు కొట్టివేయబడినదవి - పాటించరాదు (కొలొస్స. 2:13-15).

(17b). పండుగలు నిలిచియున్నవి - పాటించాలి (1 కొరింథీ. 5:6-8; గలతీ. 2:14).

(18a). ధర్మశాస్త్రము లోని - దశమ భాగములను మొ.వి అర్పించాలి - (మత్తయి 22:17-22; 23:23).

(18b). ధర్మశాస్త్రము లోని - దశమ భాగములను మొ.వి అర్పించరాదు - (హెబ్రీ. 7:1-19).

(19a). బలి అర్పించినవి - తినరాదు (*కీర్తనలు 106:28;* అపో.కా. 15:28-29; ప్రకటన 2:14; 1 కొరింథీ. 10:18-22; 10:5-18). (19b). బలి అర్పించినవి - తినవచ్చు (2 తిమోతి 4:1-5; 1 కొరింథీ. 8:1-13).

(20a). కొంచెము కల్లు, వైన్ త్రాగవచ్చును (ఆదికాండము 27:28; *ద్వి.కా. 14:22-27; నెహెమ్యా 5:18; జెకర్యా 9:17;* 1 తిమోతి 5:23; లూకా 7:34). (20b). కొంచెము కల్లు, వైన్ త్రాగరాదు (ఎఫెసీ. 5:18).

(21a). కొంచెము ఆభరణాలు ధరించవచ్చును (ఆదికాండము 24:30; నిర్గమకాండము3:22). (21b). కొంచెము ఆభరణాలు ధరించరాదు (నిర్గమ.కాం. 11:1-2; 33:1-6; 1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6).

(22a). స్త్రీలు మందిరములో, సభలలో బోధించరాదు (1 తిమోతి 2:11-12; 1 కొరింథీ. 14:34-40).

(22b). స్త్రీలు మందిరములో, సభలలో బోధించవచ్చును (2 తిమోతి 4:1-5; 1 కొరింథీ. 11:11-34).

ఈవిధముగా లెక్కిస్తే అభ్యంతర బండలనే వాక్యాలెన్నో ఉన్నాయి. పైవి కొన్ని మాత్రమే. జీవగ్రంధంలో పేరు లేనివారు, స్త్రీ సంఘాలు, వేశ్య సంఘాలు (*ప్రసంగి 7:26)* బుద్ధిలేని కన్యకా సంఘాలు అనుకూలమైన బోధలను పాటిస్తారు. కారణము వారిని జగత్తు పునాదికి ముందుగా "యావె" వారు ఏర్పర్చుకొనలేదు (ఎఫెసీ. 1:1-12; లూకా 19:27; 13:23-24; మత్తయి 7:13-23; 15:13; 22:14; 25:1-13; 2 తిమోతి 4:1-16 ;1 పేతురు 3:19-20; 4:17-19; యిర్మియా 7:1-20; 14:10; 9:25; యెహెజ్కెలు 14:12-23; యూదా 5; హెబ్రీ. 10:28-31). ***గమనిక: ఏంతో నీతి ఉన్నను కొంచెము ఆభరణాలు ధరించినా, తప్పుడు తారీఖులలో పస్కా పండుగలను పాటించినా (1 కొరింథీ. 5:6-8), అన్ని మాంసాలు తింటూ ఆవు మాంసమును నిషేధించినా (ద్వి.కా. 4:1-2; యెషయా 5:20; గలతీ. 2:14), సంపూర్ణులై నడవకపోయినా నరక శిక్ష తప్పదు (ప్రకటన 3:1-2).***